భక్తిశ్రద్ధలతో గురుపౌర్ణమి



హైదరాబాద్ ఫిలీంసిటీలో బాబాను దర్శించుకుంటున్న ప్రభుత్వ విప్ గువ్వల

అచ్చంపేట, జూలై 3 : మండలంలోని బ్రహ్మణపల్లి అష్టాదశ పిరమిడ్ కేంద్రంలో సోమవారం గురుపౌర్ణమి ఘనంగా నిర్వహించారు. ధ్యాన జగద్గురు పత్రీజి ప్రథమ శిష్యురాలు ఎస్పీ అన్నపూర్ణాదేవి ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. నెలకింద తాను ఎలాంటి ఆహారం, నీళ్లు తీసుకోకుండా 45 రోజుల పాటు శ్వాసమీద ధ్యాసతో ఉన్నానని వివరించారు. ధ్యానం వల్ల కలిగే లాభాలను తెలిపారు. ప్రతిరోజూ ధ్యానం చే యడంతో అనారోగ్యాలకు దూరంగా ఉండవచ్చన్నారు. ధ్యానంతో ఎలాంటి ఖర్చులేదని కేవలం ఓపిక, తపన ఉండాలన్నారు. వేదమహర్షి జన్మదినాన్ని పురస్కరించుకొని గురుపౌర్ణమిగా చీకటి నుంచి వెలుగులకు తీసుకొచ్చేదన్నారు. గురుపౌర్ణమి నిర్వహిస్తున్నామన్నారు. అనంతరం పిరమిడ్ ట్రస్టు సభ్యులు ఆమెను సన్మానించారు. అందరికి జ్ఞానబోధన చేశారు. అన్నపూర్ణాదేవి 45 రో జుల పాటు అన్న పానియాలు మాని శ్వాసమీద ధ్యాస ఉంచి ఏ మాత్రం బలహీనపడకుండా ధ్యానం చేయడం గొప్ప పరిణామమని వక్తలు వెంకటరమణ, ప్రేమయ్య, శ్రీనివాస రెడ్డిలు కొనియాడారు. అనంతరం ఆ మెను సన్మానించారు. కార్యక్రమంలో పిరమిడ్ అధ్యక్షుడు వైడి గుప్తా, ప్రేమయ్య, శ్రీనివాస్ రెడ్డి, వెంకటరమణ, లక్ష్మారెడ్డి, చం ద్రమ్మ, ఆంజనేయులు, చంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా గురుపౌర్ణమి

అచ్చంపేటటౌన్, జులై 3 : అచ్చంపేట పట్టణంలోని భ్రమరాంబ, వాసవి కన్యకాపరమేశ్వరి, షిరిడీ సాయిబాబా, అయ్యప్ప స్వామి, మార్కండేయ ఆలయాల్లో గురుపౌర్ణమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని ఆలయాల్లో ఉదయం నుంచి భక్తుల రద్దీ మొదలైందని భ్రమరాంబ ఆలయ అర్చకుడు ఉదయ భాస్కరశర్మ అన్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం సామూహిక సత్యనారాయణ స్వామివ్రతం నిర్వహించారు. కార్యక్రమంలో భక్తులు అధికసంఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాదాలు అనంతరం భోజనాలు చేసి స్వామి వారి కృపకు పాత్రులయ్యారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో జిల్లా రైతు బంధు సమితి అధ్యక్షుడు పోకల మనోహర్ మొక్కలు నాటారు. కార్యక్రమంలో భ్రమరాంబ ఆలయ అధ్యక్షుడు నల్లపుశ్రీను, రామనాథం, శంకర్‌లింగం, భగీరథ్‌నాథ్, మల్లేశ్, వెంకటేశ్, శ్రీను, పాల్గొన్నారు.

పూజలు చేసిన ఎమ్మెల్యే

అచ్చంపేట, జూలై 3 : హైదరాబాద్ ఫిలీంనగర్‌లో షిరిడి సాయిబాబా స్వామి వారి ఆలయాన్ని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే డాక్టర్ గువ్వల బాలరాజు సందర్శించారు. సోమవారం ఉదయం ఆలయానికి వెళ్లి స్వామివారిని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు ప్రత్యేక పూజలు చేయించిన అనంతరం తీర్థప్రసాదాలు వితరణ చేశారు.

పిరమిడ్‌లో గురుపౌర్ణమి వేడుకలు నిర్వహిస్తున్న నిర్వాహకులు

గురుపౌర్ణమి వేడుకల్లో పాల్గొన్న భక్తులు, ఆలయ కమిటీ సభ్యులు

పద్మశాలీలు అన్నిరంగాల్లో రాణించాలి

రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గంజి శ్రీనివాసులు

పద్మశాలి సభ్యత్వాలను అందజేస్తున్న నాయకులు

అచ్చంపేట రూరల్, జూలై 3 : పద్మశాలీలు అన్ని రంగాల్లో రాణించాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గంజి శ్రీనివాసులు అన్నారు. సోమవారం అచ్చంపేట పద్మశాలీ సంఘం నాయకులు హైదరాబాద్‌లోని రాష్ట్ర కార్యాలయయంలో ముఖ్య సమావేశం నిర్వహించారు. ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ.. గత రెండు నెలలుగా కొనసాగుతున్న సభ్యత్వ నమోదు కార్యక్రమం నేటితో ముగిసిందన్నారు. నియోజకవర్గంలో పద్మశాలీలు 300 మంది సభ్యత్వ నమోదు చేసుకున్నారని, వాటికి సంబంధించిన రూ.30వేలను, సభ్యత్వ బుక్కులు యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు కోట కిశోర్ అందించారన్నారు. ఆగస్టు 6న రాష్ట్ర ఎన్నికల తేదీ ప్రకటిస్తారని ఆయన తెలిపారు. కృషి చేయడానికి వచ్చే సంఘం సభ్యులు రాష్ట్ర ఎన్నికల్లో సమర్థవంతమైన రాష్ట్ర అధ్యక్షుడిని ఎన్నుకోవడానికి సహకరించాలని కోరారు.

మాజీ సర్పంచ్ మృతికి సంతాపం

లింగాల,జూలై 3 : లింగాల మేజర్ గ్రామపంచాయతీ పల్లె నిరంజన్ (63)అనే మాజీ సర్పంచ్ మృతితో పలువురు సంతాపం వ్యక్తం చేశారు. 2014-19 వరకు సర్పంచ్ పని చేశారు. కాగా గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స చేయించుకుంటున్నారు. పరిస్థితి విషమించి సోమవారం మృతి చెందారు. మృతికి మండల బీఆర్ఎస్ పార్టీ నాయకులు, సర్పంచ్ తిరుపతయ్య, మాజీ ఎమ్మెల్యే వంశీకృష్ణ మృతదేహనికి పూలమాల వేసి నివాళులర్పించారు.

వైభవంగాశి వపార్వతులక ల్యాణం

పోలెపల్లి గ్రామంలో శివపార్వతుల కల్యాణం

బల్మూరు, జూలై 3 : మండలంలోని పోలెపల్లి గ్రామంలో భవాని రామలింగేశ్వర స్వామి ఆలయంలో మూడో వార్షికోత్సవ సందర్భంగా4 సోమవారం ఆలయంలో గ్రామస్తులు శివపార్వతులకు కల్యాణం వైభవంగా నిర్వహించారు. గ్రామస్తులు దాతలు చందాలు వేసుకొని స్వామివారి కల్యాణాన్ని ఘనంగా నిర్వహించారు. ఉప్పునుంతల జెడ్పీటీసీ ప్రతాప్‌రెడ్డి, ఉప్పర్‌పల్లి సర్పంచ్ ఇంద్రారెడ్డిలు పంచలోహ విగ్రహాలను ఇప్పించారు. గ్రామానికి చెందిన రంగయ్య అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. మిగతా ఖర్చులను ఆలయ చైర్మన్ రజిత, సర్పంచ్ సువర్ణ ఆశోక్‌రావులు అందజేశారు. స్వామివారి కల్యాణం తిలకించడానికి గ్రామస్తులు, చుట్టుప్రక్కల భక్తులు వచ్చారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ కృష్ణ గౌడ్, గ్రామస్తులు నిర్వాహకులు కాశన్న, ఆంజనేయులు, తిరుపతయ్య, ఖాసీం, దామోదార్, తిరుపతయ్య, మల్లయ్య, రామేశ్వర్‌రావు, నిర్మల్‌రావు, యాదయ్య, రాము, ఎల్లస్వామి, వెంకటయ్య తదితరులు ఉన్నారు.

తిలకిస్తున్న భక్తులు

బస్సులు నడపాలని డీఎంకు వినతి

వనపర్తి డీఎంకు వినతిపత్రం అందజేస్తున్న కోడేరు వాసులు

కోడేరు జూలై 3 : మండల కేంద్రమైన కోడేరుకు గత కొంత కాలం నుంచి సమయానికి ఆర్టీసీ బస్సులు లేక ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురి కావటంతో వనపర్తి నుంచి కోడేరుకు ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలని ఆర్టీసీ డిపో మేనేజర్ పరమేశ్వరీకి సోమవారం వినతిపత్రం అందజేశారు. ఇందుకు డిపో మేనేజర్ స్పందించి అక్కడ ఉన్న సమస్యలను అడిగి తెలుసుకొని త్వరలోనే ఆర్టీసీ బస్సుసౌకర్యం కల్పిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో రాములు, సాయిరాంరెడ్డి, లక్ష్మయ్య, రాజు, సోశయ్య, ఈశ్వర్, వెంకటస్వామి, నాగేశ్వర్ రెడ్డి, రాములు, జగన్, చిన్నారెడ్డి పాల్గొన్నారు.

వర్షం కోసం రైతన్నల ఎదురుచూపులు

ఉప్పునుంతల, జూలై 3 : మండలంలో రైతులు విరివిగా పత్తి విత్తనాలను విత్తుకున్నారు. మొలకెత్తిన విత్తనాలకు నీరులేక వాడిపోవడంతో రైతన్నలు దిగాలు చెందుతున్నారు. రోజూ ఊరిస్తున్న వర్షం కురవకపోవడంతో మొలకలు ఎండిపోతున్నాయి. వర్షాలు ముఖం చాటేయడంతో సోమవారం మండలంలోని మర్రిపల్లి, ఉప్పునుంతల, సదగోడు, ఉప్పరిపల్లి, కంసానిపల్లి తదితర గ్రామాల్లో మహిళలు ఇంటింటికి తిరిగి భిక్షాటన చేస్తూ కప్పకు పూజలు చేశారు. అనంతరం ఆలయాల్లో శివలింగానికి నీళ్లుపోసి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

అయ్యప్ప ఆలయకమిటీ సభ్యుల సమావేశం

అచ్చంపేట టౌన్, జూలై 3 : అచ్చంపేట పట్టణంలోని అయ్యప్ప ఆలయ కమిటీ సభ్యులు సోమవారం అయ్యప్పస్వామి ఆలయంలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో నూతన దేవాలయ నిర్మాణానికి సంబంధించిన పనులపై చర్చించారు. అనంతరం ఆలయ అధ్యక్షుడు కపిలవాయి మహేశ్‌చారి పుట్టినరోజు పురస్కరించుకొని శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో నూతన ఆలయ నిర్మాణ కమిటీ అధ్యక్షుడు మున్సిపల్ చైర్మన్ నర్సింహగౌడ్, గోపిశెట్టి నరసింహరావు, వెంకటేశ్, బాలాజీ, రాజశేఖర్, రమేశ్‌రావు, ప్రమోద్ పటేల్, రవీందర్, రఘురాం, గోపాల్, వెంకటేశ్, శంకర్, తదితరులు పాల్గొన్నారు.

ధారారంలో ధ్వజస్తంభ పూజ

హోమాలు చేస్తున్న భక్తులు

లింగాల, జూలై 3: మండలంలోని ధారారం గ్రామంలో సోమవారం సర్పంచ్ కవిత ఆధ్వర్యంలో ధ్వజస్తంభ మండల పూజా కార్యక్రమం నిర్వహించారు. ధ్వజస్తంభం ఏర్పాటు చేసి 41 రోజులు పూర్తి కావడంతో భక్తులు ఆలయ ఆవరణలో వేదమంత్రోత్సవాల మధ్య హోమాలు నిర్వహించారు. అనంతరం భక్తులు ప్రత్యేక పూజలు చేసి తమ మొక్కులను చెల్లించుకున్నారు. భక్తులకు శంకర్‌బాబు ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సర్పంచ్ కవిత శ్రీనివాసులు, అశోక్‌రెడ్డి, నూకల శంకర్‌బాబు, శ్రీనివాసులు దంపతులు హోమాలు నిర్వహించారు. కార్యక్రమంలో యాదిరెడ్డి, భక్తులు పాల్గొన్నారు.

పోడుభూములకు రైతుబంధుకు దరఖాస్తులు

లింగాల,జూలై 3 : ఇటీవల రాష్ట్రప్రభుత్వం గిరిజనులకు పట్టాలు ఇవ్వడంతో సోమవారం మండలంలోని అప్పాపూర్, రాంపూర్, ఆగర్లనెంట, మెడిమొలకల, ఎర్రపెంటకు చెందిన స్థానిక రైతువేదికలో రైతులు రైతుబంధు కోసం దరఖాస్తు చేసుకున్నట్లు మండల వ్యవసాయాధికారి నాగార్జునరెడ్డి తెలిపారు. మండలంలోని ఆయా గ్రామాల్లో దాదాపు 253 మంది రైతులకు గాను 150 మంది రైతులు రైతుబంధుకు దరఖాస్తు చేస్తున్నట్లు ఏవో తెలిపారు.

6న మండల సర్వసభ్య సమావేశం

పెంట్లవెల్లి, జూలై 3 : ఈ నెల 6న మండల సర్వసభ్య సమావేశం నిర్వహిస్తామని ఎంపీపీ ఉమామహేశ్వరిరాజేశ్ సోమవారం ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మండల కేంద్రంలోని పంచాయతీ ఆవరణలో సమావేశహాల్లో ఉదయం 11 గంటలకు సర్వసభ్య సమావేశం నిర్వహిస్తామన్నారు. కావున వివిధ శాఖలకు చెందిన అధికారులు తమ శాఖ తరపున ప్రగతి నివేదికలను సిద్ధం చేసుకొని సకాలంలో సమావేశానికి హాజరుకావాలని సూచించారు. సమావేశానికి తమ శాఖ తరపున కిందిస్థాయి ఉద్యోగులను సమావేశానికి పంపకుండా సంబంధిత ఉన్నతాధికారులు తప్పనిసరిగా హాజరుకావాలన్నారు. లేనియేడల వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

విధుల ఆటంకానికి ముగురిపై కేసు నమోదు

ఉప్పునుంతల, జూలై 3 : మండల కేంద్రమైన ఉప్పునుంతలలో ఆదివారం రాత్రి 11 గంటల సమయంలో పెట్రోలింగ్ నిర్వహిస్తున్న పోలీసులపై దురుసుగా ప్రవర్తించడమే కాకుండా గాయపర్చినందుకు ముగ్గురు యువకులపై సోమవారం కేసు నమోదు చేసి రిమాండ్‌కు పంపినట్లు ఎస్సై గురుస్వామి తెలిపారు. ఇందుకు సంబంధించిన వివరాలిలా ఉన్నాయి. ఆదివారం రాత్రి ఉప్పునుంతల నుంచి అచ్చంపేట వైపు వెళ్తుండగా అంబేద్కర్ చౌరస్తా వద్ద మండల కేంద్రానికి చెందిన మేకల మల్లేశ్, పాత్కుల స్వామి, రాజురెడ్డిలు ట్రాక్టర్‌కు అడ్డంగా బైకులు పెట్టి డ్రైవర్‌పై దాడిచేశారని, విషయం తెలియడంతో పెట్రోలింగ్‌లో భాగంగా హెడ్ కాన్సిటేబుల్ వెంకోజీ, కానిస్టేబుల్ మల్లేశ్, హోంగార్డు శంకర్‌లు వెళ్లి ట్రాక్టర్ డ్రైవర్‌పై ఎందుకు దాడి చేస్తున్నారని ప్రశ్నించడంతో ముగ్గురు యువకులు హెచ్‌సీ వెంకోజీపై కర్రలతో దాడిచేశారని, వారు దాడి చేయడంతో వెంకోజీ కుడిచెతికి గాయమైందని, అందుకు గాను విధులను నిర్వర్తిస్తున్న సిబ్బందిపై దాడిచేసినందుకు వారి బైకులను సీజ్ చేసి కేసునమోదు చేసి రిమాండ్ చేసినట్లు ఎస్సై తెలిపారు.